క్లుప్తంగా

మండల కమిటీ ఎన్నిక



ఏటూరునాగారం: ఎరుకుల సంఘం మండల నూతన కమిటీని మండల కేంద్రంలోని గిరిజన భవనంలో సోమవారం ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర నాయకుడు కూరాకుల సమ్మయ్య, జిల్లా నాయకుడు పాలకుర్తి సమ్మయ్య తెలిపారు. మండల అధ్యక్షుడిగా సాల్ల లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా జగన్నాథం నాగసాగర్, కేతిరి రాజు, శ్రీరాముల రాజేష్, కార్యదర్శిగా సుల్తాన్ రాజయ్య, కోశాధికారిగా సాల్ల సాంబశివరావు, పులిచేరి రవి, ప్రచార కార్యదర్శిగా కేంసర్తి రమేష్, రేబెల్లి కిరణ్, సుల్తాన్ రాజు, కార్యవర్గ సభ్యులుగా కేతిరి సారయ్య, జగన్నాథం చిన్న రాములు, కేంసర్తి సాంబయ్య, కేతిరి రవి, కేతిరి తిరుపతి, సాల్ల లక్ష్మయ్య, కేతిరి రాములు, సాల్ల రాములు రేబెల్లి అరుణ్, గౌరవ సలహాదారులుగా జగన్నాథం సమ్మయ్య, పల్లకొండ ఎల్లా స్వామిని ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు స్థానిక కొమురంభీం విగ్రహం వద్ద నివాళులర్పించారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని ఇప్పాగూడెం గ్రామ శివారులో స్థానిక పోలీసులు సోమవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు మండలం నుంచి వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వదిలేశారు. వాహనదారులు సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.

'చలో కలెక్టరేట్ ముట్టడి'



వాజేడు: మండలంలో ఇళ్లు లేని నిరుపేదలు గుడిసెలు ఏర్పరుకునేందుకు చేస్తున్న పోరాటం సోమవారం 15వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్లారు. సీపీఎం ఆధ్వర్యంలో సుమారు 35 వాహనాల్లో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గ్యానం వాసు, రఘుపతి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట గ్రామానికి చెందిన గడ్డం ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మహబుబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సోమవారం పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందించారు.

అన్నదానం గొప్పది



ములుగు : జిల్లా కేంద్రంలోని యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్‌యూనుస్ అన్నదానం చేశారు. స్థానికులు అత్యధికంగా హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంజీవ శ్రీధర్, నరేందర్, బాబూరావు, దిలీప్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తాడ్వాయిలో..



ఎస్ఎస్ తాడ్వాయి : అన్ని దానాలకంటే అన్నదానం గొప్పదని సర్పంచ్ ఇర్ప సునీల్ అన్నారు. మండల కేంద్రంలోని శివాలయం ఆవరణంలో నవతరం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మనుగొండ రవీందర్– విజయ దంపతుల ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భక్తులకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటున్న భక్తులందరికీ వినాయకుడి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవతరం యూత్ సభ్యులు గంట మనోజ్, సురోజ్ రెడ్డి, గట్టు భరత్, గట్టు వంశీ, తాటి దిలీప్, విజయ్, నిఖీల్, ప్రవీణ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

- కొనసాగుతున్న ఆశ వర్కర్ల సమ్మె
- డిమాండ్లు నెరవేర్చాలని వేడుకోలు



వెంకటాపురం (ఎం) : నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఆశ కార్యకర్తలు

ములుగు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనాలు అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో ఆశ కార్యకర్తలు సమ్మె చేపట్టగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశాలకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా, హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఆశ కార్యకర్తలకు పని ఒత్తిడి తగ్గించాలని అన్నారు. కంటి వెలుగు, లెప్రసీ, మలేరియా, టీబీ సర్వేల్లో అత్యుత్తమ పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండబోయిన రవిగౌడ్, చంచు మంజుల, రమాదేవి, రజిత, వజ్ర, సమ్మక్క, యశోద, కవిత, సరిత, ధనలక్ష్మీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్ మండల కార్యదర్శులు సంధ్య, మాధవి మాట్లాడారు. ఆశ వర్కర్లకు రూ. 18 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సౌజన్య, శోభ, సుమలత, సబితా, అన్నపూర్ణ, జ్యోతి, రమాదేవి, ఇందిర, కవిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని సీపీఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సోమవారం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆశ వర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుందని, కనీస వేతనం



ములుగు రూరల్: సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లు



ఏటూరునాగారం : వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆశవర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి, నాయకులు ఇరుప శ్రీనివాస్, ఆశ వర్కర్లు, యూనియన్ నాయకులు రాధ,



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న శ్రీను

కుమారి, సుహాసిని పాల్గొన్నారు.

ఏటూరునాగారం: ఆశ కార్యకర్తల వేతనాలను ప్రభుత్వం పెంచాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్ వద్ద సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు. అనంతరం రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి సుమలతకు పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందించారు. అనంతరం ఆ సంఘం నాయకురాలు సరితా మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందిస్తున్న ఆశ కార్యకర్తలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులరాళ్లు అరుణ, కాళిక, మాధవి, స్వరూప, స్వప్న, విజయ, వినోద, నాగమణి, జయ, పల్లవి, సాంబలక్ష్మి, లావణ్య, సరిత, విజయ, రాణి, భవాని, భాగ్యలక్ష్మీ, లక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

కంపుకొడుతున్న మేడారం మరుగుదొడ్లు

- ఇబ్బంది పడుతున్న భక్తులు

ఎస్ఎస్ తాడ్వాయి : మేడారంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం షెడ్ల వద్ద ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. సమ్మక్క– సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు షెడ్ల వద్ద సులభ్ కాంప్లెక్స్, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ప్రతీ బుధ, గురు, శుక్ర, ఆదివారం భక్తులు వేలాదిగా వచ్చి షెడ్ల వద్ద విడిది చేస్తున్నారు. అయితే అధికారులు షెడ్లను మాత్రమే శుభ్రంగా ఉంచుతున్నారే తప్పా మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడం లేదని భక్తులు ఆగ్రహిస్తున్నారు. మరుగుదొడ్ల మెయింటెనెన్స్ లేక బెసిన్‌లలో చెత్తా, చెదారం పేరుకపోయి కంపు కొడుతూ నిరుపయోగంగా మారాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. షెడ్ల వద్ద విడిది చేసే భక్తులు మరుగుదొడ్లను చూసి అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మహిళలు మల, మూత్ర విసర్జన కోసం ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది మహిళా భక్తులు ప్రైవేట్ ఇళ్ల వద్దఉన్న మరుగుదొడ్లను ఆశ్రయిస్తున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు మూడు, నాలుగేళ్లకే కంపు కొడుతూ నిరుపయోగంగా మారడంతో సంబంధిత అధికారులు పనితీరుకు నిదర్శనంగా మారిందని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేడారంకు నిత్యం సందర్శనకు వస్తున్న అధికారులు పైపైన మాత్రమే పర్యవేక్షణ చేస్తున్నారని, ఆరోపణలు వస్తున్నాయి. మరుగుదొడ్ల పరిశుభ్రతపై అధికారులు పట్టించుకోవడం లేదని, వాటి పనితీరు వెలుగులోకి రావడం లేదని, జిల్లా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని భక్తులు ఈ సందర్భంగా కోరుతున్నారు.



మరుగుదొడ్డి బేసిన్‌లో పేరుకుపోయిన చెత్త



నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వెంకటాపురం(కె) : గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న సూపర్‌వైజర్ పుష్పవతి



వాజేడు : పోషకాహారం అందజేస్తున్న సూపర్ వైజర్లు

వెంకటాపురం(కె): గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూపర్‌వైజర్ పుష్పవతి అన్నారు. మండలంలోని పాత్రాపురం, వీరభద్రవరం గ్రామపంచాయతీల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం, కోడిగుడ్లను సోమవారం ఆమె అందించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలకు స్టాక్‌ను తరలించి బాలింతలకు, చిన్నారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కమల చంద్రకళ, వసంత, స్వరూప, తదితరులు ఉన్నారు.

వాజేడు: మండలంలోని పేరూరు అంగన్‌వాడీ సెక్టారులో ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాహారం అందించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తుండడంతో వీఏఓల ద్వారా పోషకాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు ఉన్నారు.

అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

ఏటూరునాగారం: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐటీడీఏ పరిధి ఏజెన్సీ, అటవీ గ్రామాల్లోని పోడు రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ పడిగ ఎర్రయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ నుంచి బస్టాండ్ వరకు సోమవారం ఆ సంఘం కార్మికులు, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని ఏటూరునాగారం, మంగపేట, తిమ్మాపురం, చింతకుంట, కన్నాయిగూడెం తదితర మండలాల్లోని పోడు రైతులకు సరైన పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. పోడు భూములకు పట్టాలు కావాలని, సాగు భూముల్లో ప్రభుత్వ ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తూ, ట్రెంచ్‌లు తవ్వుతున్నారని వాటిని నిలిపివేయాలని అన్నారు. ప్రభుత్వం సమగ్ర సర్వే జరిపించి అర్హులైన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. భూస్వామ్య విధానం రద్దు కావాలి, దున్నే వానికే భూమి కావాలి, వ్యవసాయ విప్లవం వర్ధిల్లాలి, పోరాడేవానిదే ఎర్రజెండా, ప్రభుత్వం ప్రకటించిన మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమాన్ని అమలు జరపాలని, అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దెల వెంకన్న, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్స్ దండా లింగయ్య, బాణాల లక్ష్మణాచారి, సీహెచ్ వీరన్న, సీపీఆర్(ఎంఎల్) నాయకులు ముత్తయ్య, మొగిలిచర్ల వీరస్వామి, మార్క వెంకన్న, పొన్నాల సమ్మయ్య, స్థానిక బాధ్యులు రామచందర్, ఈసం సరిత, ఆదిలక్ష్మీ, జబ్బ పెంటమ్మ, సుధాకర్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

హక్కుపత్రాలు ఇప్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఏటూరునాగారం: మండల పరిధిలోని కొండాయి గ్రామ పంచాయతీ పరిధిలోని దొడ్ల కొత్తూరు(కొత్తగూడెం) గ్రామాల్లో 1986 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులు మందపెల్లి సత్యం, భూక్య రాజేష్, పరికి ప్రసాద్, కొగిల రామయ్య, మాదరి కృష్ణలు పోడు పట్టాలు ఇప్పించాలని కోరుతూ ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్, ఐటీడీఏ ఎస్‌డీసీ వెంకన్నకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 35 మంది దళిత కుటుంబాలకు చెందిన రైతులు ఎన్నో ఏళ్లుగా పోడు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు వివరించారు. 2006 కంటే పూర్వం నుంచి సాగులో ఉన్నామని తెలిపారు. 2022లో పోడు భూములపై సర్వే చేసినా అందులో తమ పేర్లు ఇవ్వలేదన్నారు. దీనిపై మరోసారి సర్వే చేసి అర్హులైన తమకు పట్టాలు ఇప్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తులసీరాం, అజ్మీర శంకర్, లక్ష్మణ్, సాగర్, రాజు, రవీందర్, రాంబాబు, శ్రీను, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

ములుగు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల ఎన్నికల ఇన్‌చార్జ్, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డితో కలిసి నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పర్యాయాలు సీఎం కేసీఆర్ ప్రజలకు ఎనలేని సేవ చేశారన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి సీఎం అగ్రగామిగా నిలబెట్టారన్నారు. రైతుల అభ్యున్నతికి 24గంటల ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి అనేక సంక్షేమ పథకాలను గడగడపకు అందేలా చూశారన్నారు. అనంతరం లక్ష్మణ్‌రావు, సతీష్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలంతా ఏకమై నాగజ్యోతిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ప్రతీ కార్యకర్త సైనికులాడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, మల్క రమేష్, వినయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, మోహన్, సమ్మయ్య, పవన్ కుమార్, రూప్ సింగ్, మహేష్, మధు, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సామగ్రి అందజేత



సామగ్రి అందజేస్తున్న బ్యాంక్ అధికారులు

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని ఊరట్టం, మేడారం, కాల్వపల్లి, నార్లాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లోని వరద బాధితులకు ఏటూరునాగారం మండలంలోని చల్పాక గ్రామంలో గల వృత్తి సంస్థ, యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం సామాగ్రి అందించారు. పోలార్ లైట్లు, టార్పాలిన్ కవర్లు, దుప్పట్లు, డ్రమ్ములు, వంట సామాగ్రి, పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కులు అందించారు. ఈ సందర్భంగా యాక్సిస్ బ్యాంకు అధికారులు మాట్లాడుతూ వరద బాధితులకు చేయూతనిచ్చి ఆదుకునేందుకు యాక్సిస్ బ్యాంకు ముందుకొచ్చిందన్నారు. ప్రజలకు బ్యాంక్ సేవలు అందించడంతో పాటు ఆపద సమయంలో యాక్సిస్ బ్యాంక్ అండగా నిలుస్తుందని అన్నారు. వరద బాధితులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంస్థ సిబ్బంది సాహిత్‌రెడ్డి, బాలహిత్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది అశోక్‌కుమార్, వృత్తి సంస్థ ఎంపీఎస్ కోఆర్డినేటర్ అఖిల, విలేజ్ కోఆర్డినేటర్ గణేష్, సతీష్, మోహన్‌రావు, శ్రీనివాస్, సర్వేశ్వర్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌ను ఖాతాల్లో జమచేయాలి



ములుగు : సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు



వెంకటాపురం (కె)లో..



ఎస్ఎస్‌తాడ్వాయిలో..

ములుగు: ప్రభుత్వం నుంచి విడుదలైన బడ్జెట్‌ను తమ ఖాతాల్లో జమ చేసే వరకూ సమ్మె కొనసాగిస్తామని ఏఐటీయూసీ, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సమీపంలో సోమవారం సమ్మె నిర్వహించారు. సీఎం కేసీఆర్ దసరా నుంచి పాఠశాలల్లో అల్పాహారం అందిస్తానని ప్రకటించారని, అదే జరిగితే వంట కార్మికులు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. వారి కష్టాన్ని గుర్తించి వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. తరగతికి సంబంధం లేకుండా ఒక్కో విద్యార్థికి రూ. 25 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బల్లి నర్సయ్య ఆయా యూనియన్‌ల నాయకులు శ్రీనివాస్, రమా, రాజకుమారి, ప్రమీల, శోభ, ఉమాదేవి, మనెమ్మ, స్వరూప, భాగ్య, రాధ, కమలక్క, సరోజన, ప్రమీల, రజిత, పద్మ, శోభ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 15 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. నాయకులు మీనాకుమారి, అరుణకుమారి, సడాలు, సాంబలక్ష్మి, రత్నకుమారి పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంగన్‌వాడీ వర్కర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిమాండ్లను నెరవేర్చాలని గత 14 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీలు జమున, రమ, నిర్మల, రాజమ్మ, రుక్మిణి, ఆదిలక్ష్మి, ఇర్ప రజిత, మంజుల, సుజాత, సరిత, హెల్పర్లు పాల్గొన్నారు.

గరిక, రావి ఆకులతో గణపతికి పూజలు



ఏటూరునాగారం: గణపయ్యకు 108 ప్రసాదాలను సమర్పిస్తున్న అర్చకులు, భక్తులు



వెంకటాపురం (కె) : 51 రకాల ప్రసాదాలతో గణపతికి పూజ చేస్తున్న భక్తులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయకుడికి గరక, రావిఆకు మాలతో అలంకరించి శోభాయమానంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి దేవుడిని దర్శించుకున్నారు. మహా అన్నదానం కార్యక్రమానికి 1500 మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం బొడ్రాయి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి 8వ రోజులో భాగంగా మహిళా భక్తులు 108 రకాల ప్రసాదాలు సమర్పించారు. అదే విధంగా ఆయా వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు వద్ద కమిటీ సభ్యులు అన్నదానాలు నిర్వహించారు. మంగళవారంతో వినాయకుడి నవరాత్రులు ముగిస్తుండడంతో ఆలయాల్లో, మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ అధ్యక్షుడు మోడెం రమేష్, పోగుల లక్ష్మీనారాయణ, అలువాల శ్రీనివాస్, ఇర్సవడ్ల జగన్, పెండ్యాల సంతోష్, నరేందర్, మహేష్ ,చల్లా శ్రీను, పల్లా పవణ్, బాలోజీ బ్రహ్మం, వేణుగోపాల్ లాహోటి, ఇర్సవడ్ల సంతోష్, గడ్డం సతీష్, బాల్య ప్రసాద్, ఆనందం, గడదాసు శివ, చిత్తబొత్తుల సదానందం, చల్లా కృష్ణ పాల్గొన్నారు. అలాగే ఆదర్శకాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా బోడ వెంకటస్వామి, రాము, సమ్మయ్య, భిక్షపతి, మధు, రామ్మృష్ణ, నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని రజిక బజారులో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 51 రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దెత్తున తరలివచ్చారు. ఈ పూజాలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం అత్యంత ప్రమాదకరం

వాజేడు: ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరమని పంచాయతీ కార్యదర్శి నరేష్ అన్నారు. మండలంలోని మొరుమూరు పాఠశాలలోని విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలపై సోమవారం అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక సేగ్రిగేషన్‌షెడ్‌లో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వలన కగిలే నష్టలపై అవగాహన కల్పించారు. అలాగే గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది నిర్వహించారు. గ్రామంలో శానిటేషన్ పనులు ముమ్మరం చేశారు. వీధుల్లోని చెత్తా, చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యదర్శి నరేష్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రోత్సాహక స్కాలర్‌షిప్ అందజేత

మంగపేట: మండలంలోని రాజుపేట గ్రామంలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక కెనరా బ్యాంక్ బ్రాంచి మేనేజర్ కిరణ్‌కుమార్ ప్రోత్సాహక స్కాలర్‌షిప్‌లు అందించారు. పాఠశాల హెచ్‌ఎం గడ్డం శ్రీనివాస్ సమక్షంలో సోమవారం అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ విద్యాజ్యోతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లను అందిస్తోందన్నారు. దీనిలో భాగంగా 2022–2023 విద్యాసంవత్సరంలో 01 నుంచి పదోతరగతి వరకు టాప్ ర్యాంక్ సాధించిన వారిని గుర్తించి ప్రోత్సాహకంగా స్కాలర్‌షిప్‌ను అందిచడం జరిగిందన్నారు. 01 నుంచి 8వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ 2500, అలాగే 09, 10వ తరగతి ఒక్కో విద్యార్థికి రూ. 5000 చొప్పున అందించామన్నారు. అలాగే పాఠశాలకు రూ. 10,000 విలువైన ఎలక్ట్రానిక్ స్కూల్ బెల్‌ను అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ కిరణ్‌కుమార్, బ్యాంక్ సిబ్బందిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రవి తదితరులు ఉన్నారు.